## 20న తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించాలి

నిర్మల్ అర్బన్, జూలై 17 : సమగ్ర శిక్ష ఉత్తర్వుల మేరకు జూలై నెలకు సంబంధించిన తల్లిదండ్రుల సమావేశాలు ఈ నెల 20వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించాలని డీఈవో రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచేలా చూడాలని, ఇందుకు తగిన సలహాలు, సూచనలు వారి నుంచి తీసుకోవాలని పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు.

## 19 నుంచి వ్యాస పౌర్ణమి వేడుకలు



మంత్రి కొండా సురేఖకు ఉత్సవ ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఈవో

బాసర, జూలై 17 : బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే వ్యాస పౌర్ణమి వేడుకలు దేవస్థాన వైదిక కమిటీ సూచన మేరకు ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయాధికారులు తెలిపారు. బుధవారం ఉత్సవ ఆహ్వాన పత్రికను హైదరాబాద్‌లో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు అందజేసినట్లు ఈవో విజయరామరావు తెలిపారు. ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని మంత్రి సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, వైదిక బృందం పాల్గొన్నారు.

# ఒర్రెపై..వంతెన నిర్మించేదెప్పుడో..?

- వర్షాకాలంలో బాహ్య ప్రపంచానికి బారిక్‌రావుగూడ ఆదివాసులు
- అత్యవసర సమయంలో ప్రాణాల సంగతి అంతే
- ఒర్రెపై వంతెన నిర్మాణం చేపట్టాలని వేడుకలు



గ్రామస్తులను ఒర్రెను దాటిస్తున్న పోలీసులు

నార్నూర్, జూలై 17 : నార్నూర్ మండలం మలంగి గ్రామ పంచాయతీ పరిధిలోని బారిక్‌రావుగూడ సమీపంలో పెద్ద ఒర్రె ఉంది. ఆ గ్రామంలో ఆదివాసీలు మాత్రమే నివాసముంటారు. ఆబాది ఏర్పడి 60 ఏళ్లు గడిచిన సమీపంలోని ఒర్రెపై వంతెన నేటికి నిర్మించలేని పరిస్థితి. వర్షాకాలంలో ఆదివాసీల పరిస్థితి వర్ణాతీతం. ఒర్రెపై వరద తగ్గుముఖం పట్టే వరకు నిరీక్షించాల్సిందే. గ్రామానికి రాకపోకలు నిలిచిపోతాయి. రెండు, మూడు రోజుల పాటు బాహ్యప్రపంచానికి దూరమవుతారు. వర్షాకాలంలో ఆ గ్రామ ప్రజలు నాలుగు మాసాలు పాటు అవస్థలు పడుతుంటారు. ఏట జూన్, జూలై నెలలోనే వారికి కావాల్సిన నిత్యావసర సరుకులు, వ్యవసాయానికి సంబంధించిన ఎరువులు, మందులు సమకూర్చుకుంటారు. ఎందుకంటే ఒర్రె దాటి వెళ్లాలంటే చాలా సాహసం చేయాల్సి వస్తోంది. అనారోగ్యం బారినపడితే అత్యవసర సమయంలో వైద్యం అందక ప్రాణాలు కోల్పోవాల్సిందే. వైద్య సిబ్బంది కూడా ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఆ గూడకు వెళ్లి ప్రజలకు వైద్య సేవలు అందించే పరిస్థితి. వంతెన నిర్మాణం చేపట్టాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆదివాసీలు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

### ఎవరూ పట్టించుకోరు....



వర్షాకాలంలో బారిక్‌రావుగూడ ఒర్రెపై వరద పారితే ఆ గ్రామ ప్రజలు రెండు, మూడు రోజుల పాటు బాహ్యప్రపంచానికి దూరమవుతారు. వరద తగ్గిన తర్వాతే బయటకు రావాల్సి వస్తాది. వైద్యం అందని పరిస్థితుల్లో ప్రాణాలు పోయినా సంఘటనలు కూడా ఉన్నాయి. బ్రిడ్జి నిర్మించాలని ఎన్నిసార్లు చెప్పిన అధికారుల పట్టించుకోరు. ఇప్పుడైనా అధికారులు వంతెన నిర్మిస్తే ఆ గ్రామం ఆదివాసీల కష్టాలు తీరుతాయి.

**-పూసం రూపాబాయి, మాజీ సర్పంచ్, మలంగి**

## తొలి ఏకాదశి రోజు బయట పడ్డ నంది, శివలింగం



నంది,శివ లింగానికి పూజలు చేస్తున్న మహిళలు

దస్తురాబాద్.జూలై 17 : దస్తురాబాద్ మండలం రేవోజిపేట గ్రామంలో కోల మహేశ్ అనే రైతు పొలంలో బుధవారం తొలి ఏకాదశి పండుగ పర్వదినాన అద్భుతం చోటు చేసుకుంది. కోల మహేశ్ పొలంలో నంది,శివ లింగం బయటపడింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడి చేరుకొని శివలింగం, నంది విగ్రహాలను పంట పొలంలో నుంచి బయటకు తీశారు. గ్రామం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఒగ్గ కళాకారులచే అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.

# ఆత్మరక్షణకు కరాటే దోహదం

ఎదులాపురం, జూలై 17 : ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని జిల్లా గిరిజన క్రీడాలాభివృద్ధి అధికారి పార్థసారథి అన్నారు. బుధవారం ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అన్నారావు వీరేశ్, సహా తైక్వాండో క్లబ్ అధ్యక్షుడు శివప్రసాద్, సహాయ కార్యదర్శి అజయ్‌కుమార్, కోచ్ గోగంలి శివప్రసాద్ పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న జిల్లా గిరిజన క్రీడాలాభివృద్ధి అధికారి పార్థసారథి

# మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

బజార్‌హత్నూర్, జూలై 17: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఆదిలాబాద్ ఎంపీ నగేశ్ అన్నారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని జాతర్ల గ్రామంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మపేరుతో మొక్క నాటాలని ప్రధానమంత్రి మోదీ ఇచ్చిన పిలుపుమేరకు వారి మాతృమూర్తి గోడం భీంబాయి పేరు మీద ఆలయ ప్రాంగణంలో మొక్కనాటి నీరు పోశారు. కార్యక్రమంలో బిజేపీ మండలాధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్, నాయకులు కొత్త శంకర్, గణేశ్, ఈశ్వర్, బొడ్డు భోజన్న, రమణ, మహేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



బజార్‌హత్నూర్: మొక్క నాటుతున్న ఎంపీ నగేశ్

### ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ఇచ్చోడ, జూలై 17: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని టీపీ సుభాష్ అన్నారు. బుధవారం వన మహోత్సవంలో భాగంగా రిమ్మ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రాంతంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

### మొక్కల పంపిణీ

భైంసా, జూలై 17 : భైంసాలోని 14వ వార్డులో వన మహోత్సవంలో భాగంగా మున్సిపల్ సిబ్బంది బుధవారం ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది వెంకటేశ్, ఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చోడ: మొక్కలు నాటుతున్న గ్రామస్తులు



భైంసా: మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ ఐకేపీ సిబ్బంది

నమస్తే తెలంగాణ CLASSIFIED

OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

# ఘనంగా ఏకలవ్య జయంతి



మాట్లాడుతున్న ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, జూలై 17 : భైంసాలోని నర్సింహా నగర్‌లో ఏరుకల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఏకలవ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొని మాట్లాడుతూ ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. అనంతరం ఏకలవ్యుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు దామోదర్, మల్లేశ్, తాలోడ్ శ్రీనివాస్, కౌన్సిలర్ తోట విజయ్, నిజాం వేణుగోపాల్ , సోలంకి భీంరావ్, సుభాష్, ఏరుకల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకు వినతి

భైంసాలోని ఎమ్మెల్యే నివాసంలో దేగాం వీడీసీ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను కలిశారు. దేగాం ఉన్నత పాఠశాలలో, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలతో కలిసి 400 మంది వరకు విద్యార్థులు ఉన్నారని తాగునీటికి ఇబ్బంది ఎదురవుతున్నదని నీటి సమస్యను తీర్చాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే బోరుబావి వేసేందుకు చర్యలు చేపడతామన్నారు. ఇక్కడ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గంగారాం, ఉపాధ్యక్షులు లక్కడి ఆనంద్, శివాజీ, కోశాధికారి చంద్రకాంత్ పటేల్, పోతయ్య, బీజేపీ మహిళా మోర్చా అసెంబ్లీ కోకన్వీనర్ సిరం సుష్మారెడ్డి, నాయకులు కిష్టన్న , ఎల్లప్ప, గంగాధర్, రామకృష్ణ, లింగన్న తదితరులు ఉన్నారు.

### జాతీయ స్థాయి పోటీలకు ఆదివాసీ విద్యార్థుల ఎంపిక

ఎదులాపురం, జూలై 17 : ఆదిలాబాద్ రూరల్ మండలం చించుఘాట్ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పెందూర్ రూప, సిడాం శ్రీజ జాతీయ స్థాయి విలువిద్య పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 22 నుంచి 26వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో నిర్వహించే హెచ్‌సీఎల్ జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలో పాల్గొంటారు. వీరిని పలువురు అభినందించారు.

## మద్యం పట్టివేత



స్వాధీనం చేసుకున్న మద్యంతో ఎక్సైజ్ పోలీసులు

జైనథ్, జూలై 17 : మహారాష్ట్ర నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను పట్టుకున్నట్లు జిల్లా ఎక్సైజ్ సీఐ విజేందర్ తెలిపారు. ఆదిలాబాద్‌లోని ఎక్సైజ్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జైనథ్ మండలం గిమ్మ గ్రామానికి చెందిన మాదాసు సాయి ఆరు మహారాష్ట్ర మద్యం సీసాలను ఆదిలాబాద్‌కు తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మద్యం విలువ రూ.9 వేలు ఉంటుంది. నిందితునిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ విజేందర్ తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ వైద్య వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ నానక్ సింగ్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అంగన్‌వాడీల దీక్ష



నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు

నిర్మల్ అర్బన్, జూలై 17 : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేపడుతున్న దీక్ష బుధవారం 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అధ్యక్షురాలు రాజమణి మాట్లాడుతూ రిటైర్డ్ మెంట్ అవుతున్న టీచర్లు, ఆయాలకు పింఛన్ అందించాలని డిమాండ్ చేశారు. 12 రోజులగా నిరవధికంగా సమ్మె చేస్తున్న అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

## ఘనంగా తొలి ఏకాదశి



నిర్మల్అర్బన్ : పూజలు చేస్తున్న అదనపు కలెక్టర్ దంపతులు

తొలి ఏకదశి పర్వదినాన్ని ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో ప్రజలు బుధవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. భక్తులు ఉదయం నుంచి ఉపవాసాలు పాటించారు. గ్రామాల్లోని ఆలయాల్లో అర్చకులు విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. నిర్మల్‌లోని దేవరకోట ఆలయంలో జిల్లా అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్ దంపతులు, ఆర్డీవో రత్న కళ్యాణి, బాసర జోన్ ఎఫ్‌డీపీటీ శర్వానన్ పూజలు నిర్వహించారు. వేద పండితులు తీర్థప్రసాదాలు అందించి అధికారులను సన్మానించారు. అలాగే నేరడిగొండలోని వేంకటేశ్వరస్వామి, శివాలయంలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ప్రత్యేక పూజలు చేశారు.

–నమస్తే నెట్‌వర్క్, జూలై 17



నేరడిగొండ: వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

## సేవలను గుర్తించడం హర్షణీయం

ఎదులాపురం, జూలై 17 : రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీ, పీఎంపీల సేవలను గుర్తించడం హర్షణీయమని ఆదిలాబాద్ ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భీముడు, నర్సింహులు పేర్కొన్నారు. బుధవారం ఆదిలాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా కలెక్టర్లతో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆర్ఎంపీలు, పీఎంపీలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ అందజేసే విషయాన్ని పరిశీలించాలనడం శుభపరిణామం అన్నారు. సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సాదిక్‌బాబా, సభ్యులు హర్షవర్ధన్, విజయ్‌కుమార్, నారాయణ, దేవీదాస్ పాల్గొన్నారు.

భైంసా, జూలై 17 : రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీలకు శిక్షణపై సానుకూలంగా స్పందించడంపై ఆర్ఎంపీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భైంసాలో నిర్వహించిన ఆర్ఎంపీల సమావేశంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, మండలాధ్యక్షులు, ఉపాధ్యక్షులు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే ప్రక్రియను వేగవంతం చేసి వైద్యులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మోహన్, కార్యదర్శి సాగర్, భైంసా మండలాధ్యక్షుడు కదమ్ అర్జున్ పటేల్, ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్య పరిష్కరించాలి

నార్నూర్, జూలై 17 : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన సంఘం రాష్ట్ర సభ్యుడు ఝాడే నాందేవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లు, ఆరు నెలల కోడిగుడ్ల బిల్లులు చెల్లించాలని, మధ్యాహ్న భోజనం వడ్డించాలంటే వంట సరుకులు, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్‌లో కోడిగుడ్డు ధర ఏడు రూపాయలకు పెరిగిందన్నారు. అలాగే కూరగాయలు ధరలు పెరగడంతో గుడ్లు, సరుకులు కొనలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అందుకే ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. ఎన్నికల సమయంలో మధ్యాహ్న భోజన కార్మికుల కనీస గౌరవ వేతనం పదివేలు పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## నేడు రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్

బోథ్, జూలై 17: సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మొదటి విడుత రూ.లక్ష లోపు రుణమాఫీ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం సాయంత్రం 4 గంటలకు బోథ్ రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ ఉంటుందని మండల వ్యవసాయ అధికారి రమేశ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి

లోకేశ్వరం, జూలై 17: తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం వెంటనే గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండలాధ్యక్షుడు సంటెన్న అన్నారు. బుధవారం లోకేశ్వరం మండలం రాజురాలో ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నామినేటెడ్ పదవులలో వారికి అవకాశం కల్పించాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమించిన ఉద్యమకారుల గ్రామ కమిటీలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకులు చాకేటి లక్ష్మన్న, నాయకులు ముత్తాగౌడ్, రమేశ్, పోతన్న, నవీన్, ప్రవీన్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

## భక్తిశ్రద్ధలతో మొహర్రం



సారంగాపూర్: తాండ్ర(జీ)లో గంధం తీసుకొని పీర్ల వద్దకు వస్తున్న భక్తులు

ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో మొహర్రంను కులమతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని చాలా గ్రామాల్లో ప్రతిష్ఠించిన పీర్లను బుధవారం భక్తితో ఊరేగించారు. అనంతరం పీరీలకు భక్తులు పూలదండలు వేసి మలింద ముద్దలు, కుడక, షర్బత్‌ను నైవేద్యంగా సమర్పించారు. పీరీల గుండాల వద్ద భక్తులు రాత్రివేళల్లో డప్పుచప్పుళ్ల మధ్య నృత్యాలు చేశారు. పీర్లను గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు.

–నమస్తే నెట్‌వర్క్, జూలై 17

## గ్రామీణ్ సపోర్ట్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

సోన్, జూలై 17: నిర్మల్ మండలం కొండాపూర్ గ్రామంలో గల బాలసదన్‌లో గ్రామీణ్ సపోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ నాగమణి చేతుల మీదుగా బుధవారం పిల్లలకు దుస్తులు, ఆట వస్తువులు, స్కూల్ బ్యాగ్స్, వాటర్ బాటిల్స్, బెడ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ మేనేజర్ శ్రీనివాస్, జువెనైల్ జస్టిస్ బోర్డు సభ్యుడు పోతుగంటి నరేశ్‌కుమార్, డీసీపీవో దేవిమురళీ, సంస్థ సిబ్బంది శ్రీకాంత్, కిశోర్, గణేశ్, బాలసదన్ సిబ్బంది కవిత, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో డీఎస్సీ అభ్యర్థులపై ఆర్థిక భారం

ఎదులాపురం, జూలై 17 : అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా ఆదిలాబాద్ జిల్లాకు చెందిన అనేకమంది డీఎస్సీ అభ్యర్థులకు కరీంనగర్, వరంగల్ జిల్లాలో పరీక్షా కేంద్రాలను కేటాయించడం వల్ల వారు వ్యయ ప్రయాసాలను ఓర్చుకొని అక్కడికి చేరుకోవాల్సి వస్తుందని హిందీ భాష సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే ఒక ప్రకటనలో తెలిపారు. ఒక జిల్లా నుంచి ఇంకో జిల్లాకు పరీక్షా కేంద్రాలు కేటాయించబడ్డ డీఎస్సీ అభ్యర్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ నెల 18 నుంచి ఆగస్టు మూడు వరకు జరిగే ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు పరీక్షా కేంద్రాల వద్ద పరీక్షకు ముందు తర్వాత భోజన వసతి సౌకర్యాన్ని కల్పించాలని, కేంద్రాల వరకు ఆర్టీసీ బస్సులను నడిపే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. నిరుద్యోగ డీఎస్సీ అభ్యర్థుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని అవసరమైతే నెల రోజుల పాటు వాయిదా వేసి పోస్టులను పెంచి నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.

# అపూర్వ కలయిక

తాంసి, జూలై 17 : కప్పర్ల గ్రామంలోని ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన హసేన్ హుస్సేన్ దేవస్థానం ఆధ్వర్యంలో గండ్రత్, అరుగుల పరివారాల పుట్టింటి ఆడ పడుచుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం అపూర్వ కలయికగా సాగింది. గండ్రత్, అరుగుల పరివారం పుట్టించి ఆడపడుచులు అంతా కలిసి విరాళాలు సేకరించి రూ.3 లక్షల 50 వేల విలువ గల బంగారాన్ని హసేన్ హుస్సేన్ దేవస్థానానికి కానుకగా అందజేశారు. ముందుగా హుసేన్ హుస్సేన్ దేవస్థానం ఆడపడుచులకు డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో గండ్రత్, అరుగుల పరివారం గ్రామస్తులు పాల్గొన్నారు.



పుట్టింటి ఆడపడుచులు అందజేసిన బంగారం



ఆత్మీయ సమ్మేళనంలో గండ్రత్, అరుగుల పరివారం పుట్టింటి ఆడపడుచులు

केनरा बैंक కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate

కెనరా బ్యాంక్
దస్నాపూర్ శాఖ, ఆదిలాబాద్ జిల్లా,
ఇమెయిల్: cb3872@canarabank.com, ఫోన్: 950226034

**స్వాధీనతా ప్రకటన**

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) (ఇకమీదట సదరు చట్టంగా రిఫర్‌చేయబడును) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ.14,72,950/- (పద్నాలుగు లక్షల డెబ్బయి రెండు వేల తొమ్మిది వందల యాభై రూపాయలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత: 1. **శ్రీ ఆత్రం లక్ష్మణ్ తండ్రి శ్రీ ఆత్రం సాంబాజి,** ఇం.నెం.3-323-6, ఎంప్లాయిస్ కాలనీ, సుభాష్ నగర్, ఆదిలాబాద్-504001 వారిని కోరుతూ **21-03-2024** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసినారు. రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 మరియు 9తో చదువబడు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **12 జూలై, 2024**న స్వాధీనం చేసుకోవడం జరిగిందని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏదేని లావాదేవీలు **రూ.14,72,950/- (పద్నాలుగు లక్షల డెబ్బయి రెండు వేల తొమ్మిది వందల యాభై రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు కెనరా బ్యాంక్ చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ 8లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతకు తెలియజేయడమైనది.

**స్థిరాస్తి వివరణ**

ఆత్రం లక్ష్మణ్‌కి చెందిన, ఆదిలాబాద్ జిల్లా, మావల మండలం, జిపి మావల కోడ్ నెం.109 దస్నాపూర్ వద్ద గల, సర్వే నెం.34, 35 మరియు 39లో 40’x60’=2400 చ.అ. =266.66 చ.గజాలు =223 చ.మీటర్లు విస్తీర్ణం ప్లాట్ నెం.128 లో నిర్మించబడిన నివాస ఇల్లు, సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.127, పడమర: రోడ్, ఉత్తరం: ఖాళీ ఏరియా, దక్షిణం: ప్లాట్ నెం.132. యజమాని: శ్రీ ఆత్రం లక్ష్మణ్ తండ్రి శ్రీ ఆత్రం సాంబాజి.

తేది: 12-07-2024
ప్రదేశం: దస్నాపూర్

సం/- అధీకృత అధికారి,
కెనరా బ్యాంక్